క్లుప్తంగా

కరాటే టోర్నీలో పతకాలు



పతకాలు సాధించిన వారితో మాస్టర్, తదితరులు

వైరా: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే టోర్నీలో వైరాకు చెందిన విద్యార్థులు పలు పతకాలు సాధించారు. మాస్టర్ రఘు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఒక బంగారు, మూడు వెండి, తొమ్మిది కాంస్య పతకాలు సాధించగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, సీనియర్ కరాటే మాస్టర్ గోపతి సైదులు మంగళవారం అభినందించారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోండి

సత్తుపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు నమోదు ప్రక్రియ(ఫార్మ రిజిస్ట్రీ) గడువు ఈనెల 5వ తేదీతో ముగియనుందని వ్యవసాయాధికారి వై.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా నమోదు చేయించుకోని రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, ఆధార్‌లింక్ అయిన ఫోన్‌తో రైతు వేదికల్లో సంప్రదించాలని సూచించారు. అలాగే, బుధవారం కాకర్లపల్లి రైతువేదికలో జరిగే అవగాహన సమావేశంలో పాల్గొనాలని కోరారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్‌గా నాగరాజు

వేంసూరు: వేంసూరు ఎస్సీ హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా తిమ్మిడి నాగరాజు మంగళవారం విధుల్లో చేరారు. ఇన్నాళ్లు ఇక్కడ ఇన్‌చార్జ్ హెచ్‌డబ్ల్యూఓగా కృష్ణ కొనసాగారు. ఈమేరకు కొత్తగా ఉద్యోగానికి ఎంపికైన నాగరాజు సత్తుపల్లి ఏఎస్‌సీడీఓ ఎం.వీరయ్య సమక్షాన బాధ్యతలు చేపట్టారు.

న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా...

కారేపల్లి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అన్యాయం జరిగినందున, అర్హులకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోతు గోపాల్ నాయక్ తెలిపారు. కారేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ స్వగ్రామం వెంకిట్యాతండా లో ఉద్యోగం ఉన్న వాళ్లకు ఇళ్లు మంజూరు చేశారని, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు, కొందరు ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరుతో ఇలా జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడిగా తాను సైతం ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఇకనైనా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకెళ్తానని గోపాల్‌నాయక్ తెలిపారు.

అప్రమత్తతతోనే వ్యాధులకు చెక్



మాట్లాడుతున్న డాక్టర్ స్పందన

సత్తుపల్లిటౌన్: వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గంగారం పీహెచ్‌సీ వైద్యురాలు టి.స్పందన సూచించారు. ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తద్వారా వ్యాధులు దరి చేరవని తెలిపారు. అనంతరం మానవహారం నిర్వహించగా, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, శారారాణి, విజయకుమారి, రామారావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత కుటుంబానికి పరామర్శ

మధిర: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మధిర మండల అధ్యక్షుడు దారా బాలరాజు కుటుంబాన్ని మంగళవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించాక కుటుంబీకులతో మాట్లాడారు. నాయకులు డాక్టర్ కోట రాంబాబు, సూరంశెట్టి కిషోర్, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, అమరవాది సత్యనారాయణరెడ్డి, నిడమానూరు వంశీ, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు తదితరులు ఉన్నారు.

● వైరా: ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన గృహ నిర్మాణ సంస్థ వర్క్ ఇన్‌స్పెక్టర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి దంపతులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరాలో సత్కరించారు. తన బాల్య మిత్రుడైన వెంకట్రామిరెడ్డి 41 ఏళ్ల పాటు నిబద్ధతతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, శీలం వెంకటనర్సిరెడ్డి, దార్న రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం



కల్లూరు రూరల్ : బత్తులపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీఓ రాజేంద్రగౌడ్, మార్కెట్ చైర్మన్ నీరజాదేవి



ముదిగొండ : యడవల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉద్యోగులు



కారేపల్లి : సింగరేణి సదస్సులో రైతులు రాకపోవడంతో ఖాళీ కుర్చీలు

- భూభారతి సదస్సుల్లో అధికారులు
- రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు ప్రారంభం

కల్లూరురూరల్/వేంసూరు/సత్తుపల్లి రూరల్/తల్లాడ: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకొచ్చిన భూభారతి చట్టంతో ఏళ్లగా పేరుకుపోయిన భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని కల్లూరు ఆర్డీఓ రాజేందర్‌గౌడ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించే భూభారతి సదస్సులు మంగళవారం మొదలుకాగా, కల్లూరు మండలం బత్తులపల్లిలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సాధా బైనామాల దరఖాస్తులతో పాటు ఇతర సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకోవడంతో పాటు పరిష్కరించాక అభ్యంతరాలు ఉంటే అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఈసందర్భంగా పలువురు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సాంబశివుడు, మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్‌ఐ ఉమామహేశ్వరరావు, పంచాయతీ స్పెషల్ ఫీసర్ సాయిరాం పాల్గొన్నారు. వేంసూరు మండలం దుద్దెపూడి, కల్లురుగూడెంల్లో జరిగిన సదస్సుల్లో పలువురు రైతులు దరఖాస్తులు అందజేశారు. తహసీల్దార్ జె.మాణిక్‌రావు, ఆర్‌ఐ ఎం.శ్రీను, ఉద్యోగులు లక్ష్మారెడ్డి, అనురాధ, యాకూబ్‌బీ, సత్యనారాయణ పాల్గొన్నారు. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు, కిష్టారం గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ పాల్గొని భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈమేరకు 73 మంది దరఖాస్తు చేసుకోగా, ఆర్‌ఐ జానీమియా, ఉద్యోగులు పాల్గొన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం, బస్వాపురంల్లో సదస్సులు నిర్వహించగా 353 దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ సురేష్‌కుమార్, ఉద్యోగులు స్టాలిన్, భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలో...

మధిర/చింతకాని/ముదిగొండ: మధిర మండలం మల్లారం, జాలిముడిలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంబాబు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించగా రెండు గ్రామాల్లో కలిపి 63 దరఖాస్తులు అందాయి. చింతకాని మండలం చింతకాని, అనంతసాగర్ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో 132 మంది రైతులు తమ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారు. తహసీల్దార్ కూరపాటి అనంతరాజుతో పాటు డీటీ వీరభద్రనాయక్, ఆర్‌ఐలు రఘు, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముదిగొండ మండలం అమ్మపేట, యడవల్లి, యడవల్లిలక్ష్మీపురంల్లో నిర్వహించిన సదస్సుల్లో రైతులు పలు సమస్యలను విన్నవించి 108 దరఖాస్తులు ఇచ్చారు. తహసీల్దార్ సునీత ఎలిజబెత్ ఈ సందర్భంగా భూభారతి చట్టంతో లాభాలను వివరించారు.

వైరా నియోజకవర్గంలో...

కొణిజర్ల/వైరా రూరల్/కారేపల్లి/ఏన్కూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంతో అన్ని భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని కొణిజర్ల తహసీల్దార్ జి.రాము తెలిపారు. మండలంలోని తనికెళ్ల, అమ్మపాలెంల్లో జరిగి సదస్సుల్లో ఆయన మాట్లాడగా 292 దరఖాస్తులు అందాయి. ఉద్యోగులు తిరుపతిరావు, యాదగిరి, రమేష్, అశోక్ పాల్గొన్నారు. వైరా రూరల్ మండలం స్నానాల లక్ష్మీపురం, గన్నవరంల్లో నిర్వహించిన సదస్సుల్లో తహసీల్దార్ కే.వీ.శ్రీనివాసరావు, డీటీ సీహెచ్.సురేష్ పాల్గొనగా వివిధ సమస్యలపై 134 దరఖాస్తులు అందాయి. ఆర్‌ఐలు రాజావిక్రమ్, శ్రీకాంత్, ఉద్యోగులు పాల్గొన్నారు. కారేపల్లి మండలం సింగరేణి, గిద్దెవారిగూడెం, వెంకిట్యాతండాల్లో సదస్సులు నిర్వహించగా పెద్దగా స్పందన రానరాలేదు. సింగరేణి జీపీ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో తహసీల్దార్ సంపత్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో డీటీ కృష్ణయ్య, ఆర్‌ఐ నరసింహారావు, ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా, ఏన్కూరు మండలం ఏన్కూరు, జన్నారం గ్రామాల్లో సదస్సులు నిర్వహించగా ఏన్కూరులో 20, జన్నారంలో 191 మంది దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ సీహెచ్.శేషగిరిరావు, నాయబ్ తహసీల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 100 రోజుల యాక్షన్ ప్లాన్



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

కల్లూరు: వర్షాకాలం దృష్ట్యా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఈమేరకు మంగళవారం పుల్లయ్యబంజర్ రోడ్డులో రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి డ్రెయినేజీల్లో పూడిక తీయడమే కాక ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. మున్సిపల్ కమిషనర్ ఏ.సంపత్‌కుమార్, ఈఈ నందిశెట్టి నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీలో పాల్గొన్న శిక్షకులు, వైద్యులు, సిబ్బంది

పెనుబల్లి: నిత్యం యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని యోగా శిక్షకులు రామకృష్ణ, శిరీష తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెనుబల్లి ఆయుష్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రామకృష్ణ, శిరీష మాట్లాడుతూ ప్రాణాయామం నిత్య సాధనతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ధ్యానంతో ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌తో పాటు అఖిల, నారాయణమ్మ, చెన్ను మల్లేశ్వరి, వరలక్ష్మి, సతీష్, తోట రామారావు, జెన్నారెడ్డి నరసింహారెడ్డి, చాంద్‌పాషా, వనమా నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, చలమాల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 557వ ర్యాంకు



గంతోటి సురేష్

కల్లూరురూరల్: ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో కల్లూరు మండలం చెన్నూరుకు చెందిన గంతోటి సురేష్ జాతీయ స్థాయిలో 557వ ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన పదో తరగతి వరకు చెన్నూరు ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ ఖమ్మంలో రెజోనెన్స్ కళాశాలలో చదివా డు. సురేష్ తల్లిదండ్రులు గంతోటి రామారావు - నాగమణి కూలి పనులతో జీవనం సాగిస్తుండగా, ఆయన మెరుగైన ర్యాంకు సాధించడంపై పలువురు అభినందించారు.

అటెన్షన్ ప్లీజ్

పూడిక తీశారు.. వదిలేశారు..



మధిర వ్యవసాయ పరిశోధనా స్థానానికి వెళ్లే మార్గంలో విద్యుత్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ కార్మికులు డ్రెయిన్‌లోని పూడికను తొలగించారు. దీన్ని రోడ్డుపై వేసి ఆర్వాత తొలగించకపోవడంతో వర్షానికి చిందరవందరగా మారింది. ఈ మార్గంలో వెళ్లే వారు జారి పడుతుండగా, స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు.

– మధిర

స్పందించాల్సిన అధికారి :
సంపత్‌కుమార్,
మధిర మున్సిపల్ కమిషనర్
సెల్ నంబర్ : 98483 74418

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న నాయకులు

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరులో షేక్ ఉద్దాన్‌బీ వైద్యఖర్చులకు రూ.60వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరయ్యాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన ఈ చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, పిన్నం బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

ఏన్కూరు: వారాహి బాల భగవద్గీత సేవా సమితి ఆధ్వర్యాన ఏన్కూరులో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈ శిబిరంలో 15ఏళ్ల లోపు బాలబాలికలకు భగవద్గీత పఠనం, సంప్రదాయ నృత్యం, హనుమాన్ చాలీసాపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గురువులు వెంకటేశ్వరరావు, మహేష్‌ను సత్కరించగా, తమ్మిన మురళి, శివ, నరసింహారావు, చైతన్య, వైదేహి పాల్గొన్నారు.

ప్రవేశాల పెంపునకు ఉపాధ్యాయుడి యాత్ర



బైక్‌యాత్రను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీజ

కల్లూరురూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు చెన్నూరులోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ బైక్ యాత్ర చేపట్టారు. ఈ యాత్రను ఖమ్మంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీఈఓ సామినేని సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాలుగేళ్లగా తాను బడిబాట బైక్ యాత్ర చేపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నివేదిత, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టంతోనే కౌలు రైతులకు గుర్తింపు



రైతు కూలీలు వివరాలు సేకరిస్తున్న నాయకులు

బోనకల్: కేరళ తరహాలో తెలంగాణలో కూడా కౌలు రైతుల గుర్తింపునకు చట్టం తీసుకురావాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బందం శ్రీనివాసరావు కోరారు. మండలంలోని రాయన్నపేటలో మంగళవారం జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. 2011లో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు లైసెన్స్‌డ్ సాగుదారుల చట్టం తీసుకొచ్చినా 2014 నుంచి అమలుకాకపోవడంతో అర్హులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈమేరకు ఎన్నికల హామీ మేరకు భూయజమానులతో పాటు కౌలు రైతులకు సైతం రైతుభరోసా అందించాలని, కౌలు రైతులను గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. నాయకులు వల్లెబోయిన నాగయ్య, శ్రీహరి, రావుట్ల రవి, లక్ష్మి, మేకపోతుల గోవింద్, సరోజ, పురుషోత్తంరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాల్లో అన్నదానం



ఆలయానికి విరాళం అందజేస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని భక్తాంజనేయస్వామి ఆలయం, మెట్టాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకనామ సంకీర్తనలు, భజనలు నిర్వహించగా, తుంబూరు శ్రీనివాసరెడ్డి – సుజాత, పిల్లలమరి రాజ్యలక్ష్మి – మాంధ్య ఇచ్చిన రూ.10వేల నగదుతో భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కాలినేని కాంతారావు, మల్లూరు అంకమరాజు, దేశిరెడ్డి కేశవరెడ్డి, ఎం.వెంకటరమణ, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



వర్షిణికి బాండ్ అందిస్తున్న దృశ్యం

తల్లాడ: తల్లాడ జెడ్పీహెచ్ఎస్ 1988–89 బ్యాచ్ విద్యార్థి కుటుంబానికి ఆయన స్నేహితులు చేయూతనిచ్చారు. ఈ బ్యాచ్‌కు చెందిన తొర్లపాటి సంతోష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, రెండేళ్ల క్రితం భార్య మృతి చెందింది. దీంతో ఆయన కుటుంబ పరిస్థితిని గమనించిన స్నేహితులు రూ.20వేలు జమ చేసి సంతోష్ కుమార్తె వర్షిణి పేరిట ఐదేళ్లకు ఎఫ్‌డీ చేశారు. ఈ బాండ్‌ను ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ఫణికుమార్ చేతుల మీదుగా వర్షిణికి గురువారం అందించగా, దగ్గుల కరుణాకర్‌రెడ్డి, గుడిపల్లి నారాయణ, కోపెల అప్పారావు, నంబూరి శ్రీనివాసరావు, మేడి శ్రీనివాసరావు, బండారు జనార్దన్‌రావు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సేవా సంఘం కమిటీల ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణులు

తల్లాడ: నాయీబ్రాహ్మణ సేవా సంఘం తల్లాడ పట్టణ, మండల కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాసమళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పెర్ల రామారావు, ఉపాధ్యక్షులుగా కె.రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడిగా రాసమళ్ల పెద్దబ్బాయి, ప్రధాన కార్యదర్శిగా రాసమళ్ల శివ, ఉపాధ్యక్షులుగా రాసమళ్ల అప్పారావును ఎన్నుకున్నారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించగా, నూతన కార్యవర్గాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యలమండల జగదీష్‌తో పాటు రాము, సురబి సైదులు, శ్రీరాముల విజయ్, సందీప్, గోస్‌బాబు, సైదుబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభం



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

చింతకాని: చింతకాని మండల కేంద్రానికి పునరుద్ధరించిన బస్సు సర్వీస్‌ను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు సర్వీస్ ఏర్పాటుచేశారని తెలిపారు. ఎస్సై నాగుల్‌మీరా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, సీపీఐ నాయకులు మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, బండెల నాగార్జున్, యండపల్లి శ్రీనివాసరావు, జమ్ముల జితేందర్‌రెడ్డి, పావులూరి మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాల ఎంపికే కీలకం

ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ అభిమన్యుడు



చింతకాని: విత్తనాలు అందజేస్తున్న ఆత్మ పీడీ, అధికారులు

చింతకాని/ఎర్రుపాలెం/ముదిగొండ: పంటల సాగు సమయాన నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడమే కీలకమని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.అభిమన్యుడు తెలిపారు. చింతకానిలోని రైతువేదికలో మంగళవారం నిర్వహించిన 'నాణ్యమైన విత్తనం-రైతన్న నేస్తం' కార్యక్రమంలో ఆయన మాట్లాడాక ఎంపిక చేసిన రైతులకు వరి, పెసర విత్తనాలు అందజేశారు. రైతు శిక్షణా కేంద్రం సహాయ సంచాలకులు ఎం.సతీష్, ఏఓలు ఇంటూరి భాస్కర్‌రావు, మానస, కేవీకే శాస్త్రవేత్త నవీన్ కుమార్, ఏఈఓలు ఆయేషా, రాము, తేజ, తాహియా నౌషీన్, కార్తీక్, కల్యాణి పాల్గొన్నారు. ఎర్రుపాలెం మండలంలోని మీనవోలులో జరిగిన సమావేశంలో డీఏఓ ధనసరి పుల్లయ్య రైతులకు విత్తనాలు అందించారు. ఏడీఏ స్వర్ణ విజయ్‌చంద్ర, ఏఓ బి.సాయిశివ, ఏఈఓలు బాలకృష్ణ, వంశీకృష్ణ, గోపి, సింధూర్, కృష్ణకుమారి పాల్గొన్నారు. ఇక ముదిగొండ మండలం మాదాపురం రైతువేదికలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ శ్రవణ్ రైతులకు విత్తనాలు అందజేశారు. ఏఓ సరిత, ఏఈఓలు లిఖిత, మౌనిక, ఇందుభవాని, పవన్‌కల్యాణ్, రమేష్, నాగులుమీరా పాల్గొన్నారు.

● తల్లాడ/వేంసూరు/కల్లూరురూరల్/పెనుబల్లి: 'నాణ్యమైన విత్తనం – రైతన్న నేస్తం' కార్యక్రమంలో భాగంగా తల్లాడ రైతు వేదికలో పలువురు రైతులకు వైరా కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్ వరి, పెసర విత్తనాలు అందజేశారు. ఏఓ ఎం.డీ.తాజుద్దీన్, ఏఈఓలు పాల్గొన్నారు. వేంసూరు రైతువేదికలో ఎంపిక చేసిన రైతులకు కొత్తగూడెం కేవీకే శాస్త్రవేత్త బి.శివ విత్తనాలు అందజేసి సాగుపై అవగాహన కల్పించారు. ఏఓ రాంమోహన్, ఏఈఓలు కావ్య, నవ్య, అక్షర, రీమా, స్వాతి, రైతులు పాల్గొన్నారు. కాగా, కల్లూరు మండలంలో 69మందికి మండలంలోని కొర్లగూడెం రైతు వేదికలో విత్తనాలు అందజేశారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త శిరీష, ఏఓ ఏఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పెనుబల్లిలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో కల్లూరు మార్కెట్ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు విత్తనాలు పంపిణీ చేశారు. ఏఓ ఏవీఎస్ఎస్., ఏఈఓలు కె.నరేష్, లక్ష్మీభవాని, జి.నాగరాజు, షర్మిద, ఎన్ఎస్‌వీ.సమంత, హర్షనందిని, బుచ్చిబాబు, నాయకులు పాల్గొన్నారు.

● ఏన్కూరు: ఏన్కూరు రైతు వేదికలో జరిగిన సమావేశంలో వరి, పెసర విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఏఓ నరసింహారావు, ఏఈఓలు కమలాకర్, లహరి, నవ్య, భవ్యశ్రీ, నాగేశ్వరరావు, మల్లేష్, అశోక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఏన్కూరు : విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఓ నరసింహారావు



వేంసూరు : రైతులకు విత్తనాలు అందిస్తున్న శాస్త్రవేత్త, అధికారులు